పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 మంగళవారం 21-07-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04

## ఎంఓయూను అమెరికానే ఉల్లంఘించిందన్న ఇరాన్

ట్రంప్ సంతకానికి విలువే లేదన్న మాట ఇరాన్ సుప్రీం లీడర్ సెటైర్లు!

- దీంతో ట్రంప్ సంతకానికి విలువే లేదని తేలిందన్న సుప్రీం లీడర్
- ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఆ దేశ వైఖరి అంటూ విమర్శలు
- ఒత్తిడి తీసుకురావాలని యత్నిస్తే మరచిపోలేని గుణపాఠం నేర్పుతామని హెచ్చరిక



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకానికి ఎలాంటి విలువ లేదని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ విమర్శించారు. ఇటీవల ఇరాన్–అమెరికా మధ్య కుదిరిన శాంతి అవగాహన ఒప్పందం (ఎంఓయూ)ను అమెరికానే ఉల్లంఘించిందని ఆరోపించారు. దీంతో ట్రంప్ సంతకం విలువలేనిదనే విషయం మరోసారి రుజువైందని అన్నారు. - మిగతా 2 లో

## న్యూయార్క్ లో అడుగుపెడితే నెతన్యాహు అరెస్ట్?

మేయర్ సంచలన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ఫైర్!

- ఐరాస సదస్సు కోసం న్యూయార్క్ రానున్న ఇజ్రాయెల్ ప్రధాని
- నెతన్యాహును అరెస్ట్ చేసే విషయమై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామన్న న్యూయార్క్ మేయర్
- మేయర్ జోహ్రాన్ మామ్దానీ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఇజ్రాయెల్ శ్రేణులు



ఐక్యరాజ్యసమితి సదస్సు కోసం న్యూయార్క్ రానున్న ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును అరెస్ట్ చేసే అంశంపై - మిగతా 2 లో

## తెలంగాణ బీజేపీలో కీలక పరిణామం

కలిసిపోయిన ఈటల, బండి




- బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య సయోధ్య
- కలిసి పనిచేయాలని ఇరు నేతల నిర్ణయం
- అధిష్టానం ఆదేశాలతో రంగంలోకి దిగిన అభయ్ పాటిల్
- వ్యక్తిగత విభేదాలు లేవని స్పష్టం చేసిన నేతలు
- రానున్న ఎన్నికలే లక్ష్యంగా ఐక్యంగా ముందుకెళ్లాలని తీర్మానం

తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. - మిగతా 2 లో

## హైదరాబాద్ జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం

ట్రైనీ ఐపీఎస్ పై కేసు




- హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో దారుణ ఘటన
- మహిళా ఐపీఎస్ ట్రైనీపై లైంగిక వేధింపులకు పాల్పడిన సహోద్యోగి
- ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- కత్తితో బెదిరించి, అభ్యంతరకర వీడియోలు తీశాడని బాధితురాలి ఫిర్యాదు
- బాధితురాలి భర్తకే ఆ వీడియోలను పంపినట్లు ఆరోపణలు

దేశంలోనే అత్యున్నత పోలీస్ శిక్షణా కేంద్రమైన హైదరాబాద్ లోని సర్దార్ - మిగతా 2 లో

# గాంధీభవన్‌కు రావొద్దు నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

- ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు
- ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన
- గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- ఉత్తమ 100 బీఎల్ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ



ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు - మిగతా 2 లో

# ఉద్ధవ్ థాక్రేకు భారీ షాక్ ఆరుగురు ఎంపీలు షిండే వర్గంలో విలీనం

- ఈ విలీనానికి ఆమోగం తెలిపిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- లోక్‌సభలో 13కి పెరిగిన షిండే వర్గం బలం
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే ఈ కీలక పరిణామం



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి సరిగ్గా రెండు రోజుల ముందు శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాక్రేకు లోక్‌సభలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వర్గానికి చెందిన ఆరుగురు అసమ్మతి ఎంపీలు,

## రామమందిరం విరాళాల కేసు



- స్వతంత్ర దర్యాప్తునకు డిమాండ్
- ట్రస్ట్ లెక్కలు బహిర్గతం చేయాలన్న కాంగ్రెస్
- భక్తుల్లో మోసపోయామన్న భావన కలుగుతోందని వెల్లడి
- ప్రధాని మౌనం సరికాదన్న కాంగ్రెస్ అగ్రనేతలు
- నియామకాలు కేంద్రం ఆధ్వర్యంలోనే జరిగాయని వ్యాఖ్య

అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణలు రాజకీయంగా మరోసారి - మిగతా 2 లో

## జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం 12 మంది మృతి



- జమ్మూ కశ్మీర్‌లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విరిగిపడిన కొండచరియలు
- 12 మంది ప్రాణాలు కోల్పోయిన వైనం
- పూంచ్, రాజౌరీ జిల్లాల్లో తీవ్ర ఆస్తి నష్టం
- నిరసన రద్దు చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీఎం
- ఇంకా పలువురి ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న సహాయక చర్యలు

జమ్మూ కశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలు పూంచ్, రాజౌరీలలో ఆదివారం కురిసిన - మిగతా 2 లో

## రామాయపట్నం పోర్టుపై జగన్ ట్వీట్

కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



- రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్
- భారీ నష్టానికి పోర్టును ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ
- టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు
- ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్

రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత - మిగతా 2 లో

# నిన్న జాతీయ సినీ అవార్డులు ప్రకటించిన కేంద్రం

- 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు
- విజేతలపై అభినందనల వర్షం
- తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలు గర్వకారణమన్న ముఖ్యమంత్రి
- కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి మూలస్తంభాలని వ్యాఖ్య
- తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్ష



72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఒక

## తిరుమలలో గదుల కేటాయింపు ఇక సులభతరం

టీటీడీ కొత్త విధానం పూర్తి వివరాలు



- తిరుమలలో వసతి గదుల కోసం టీటీడీ కొత్త విధానం
- సీఆర్వోలో రిజిస్ట్రేషన్, ఉప విచారణ కార్యాలయాల్లో కేటాయింపు
- డిస్ప్లే బోర్డులు, ఎస్ఎంఎస్ ద్వారా భక్తులకు సమాచారం
- గదుల కేటాయింపు, ఖాళీ చేయడంపై కఠిన నిబంధనలు
- ఆన్‌లైన్‌లోనే రుసుము చెల్లింపు తప్పనిసరి

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే సామాన్య భక్తులు వసతి గదుల కోసం ఎదుర్కొంటున్న - మిగతా 2 లో

## నిన్న జాతీయ సినీ అవార్డులు ప్రకటించిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి - ప్రకటన విడుదల చేశారు. విజేతలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. తెలుగు సినీ పరిశ్రమకు చెందిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణుల అసాధారణ ప్రతిభ మన సినిమాకు గొప్ప గర్వకారణంగా నిలిచిందని చంద్రబాబు కొనియాడారు. "కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి, వారసత్వానికి బలమైన మూలస్తంభాలు. తెలుగు సినిమా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తరతరాలకు స్ఫూర్తినివ్వాలి" అని ఆయన తన పోస్టులో ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవార్డులు గెలుచుకున్న వారందరూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన పోస్ట్‌లో ప్రముఖ నటులు మమ్ముట్టి, యామీ గౌతమ్, కార్తీక్ ఆర్యన్, నిహారిక కొణిదెల, దర్శకుడు సుకుమార్‌లను ట్యాగ్ చేయడం విశేషం. దీంతో పాటు 'పుష్ప 2', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' వంటి ప్రతిష్ఠాత్మక చిత్రాల హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

## తెలంగాణ బీజేపీలో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి - కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న విభేదాలకు తెరపడింది. రాబోయే ఎన్నికలే లక్ష్యంగా ఇరువురు నేతలు కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ నివాసంలో శనివారం జరిగిన ఈ సయోధ్య భేటీకి రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ మధ్యవర్తిత్వం వహించారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఐక్యంగా కృషి చేయాలని అధిష్టానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అభయ్ పాటిల్ ఇరువురు నేతలకు వివరించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా చిన్న చిన్న భేదాభిప్రాయాలను పక్కనపెట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని, తనకు ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషం లేదని స్పష్టం చేశారు. బండి సంజయ్ కూడా అదే రీతిలో స్పందిస్తూ.. తనకు ఎవరిపైనా కోపం లేదని, పార్టీ క్రమశిక్షణకు తాను పూర్తిగా కట్టుబడి ఉంటానని తెలిపారు. తన వైపు నుంచి ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం ఇరువురు నేతలు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని ఫొటోలకు పోజులిచ్చారు. దీంతో వారి మధ్య సయోధ్య కుదిరినట్లు స్పష్టమైంది. గత కొంతకాలంగా వేర్వేరు బీసీ సామాజిక వర్గాలకు చెందిన ఈ ఇద్దరు అగ్ర నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు పార్టీపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ప్రచారం జరిగింది. తాజా పరిణామంతో ఆ వార్తలకు తెరపడినట్లయింది. అయితే, వారి మధ్య ఎటువంటి విభేదాలు లేవని, జమిలి ఎన్నికలు, మహిళా రిజర్వేషన్లు వంటి కీలక అంశాలపై మాత్రమే చర్చించామని ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ వివరించారు.

## హైదరాబాద్ జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం


మొదటిపేజీ తరువాయి - వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ (ఎస్వీపీఎన్‌పీఏ)లో ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న తీవ్ర ఆరోపణలపై ఉదయ్ కృష్ణారెడ్డి అనే ట్రైనీ ఐపీఎస్‌పై కేసు నమోదైంది. ఈ ఘటన పోలీస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే, అకాడమీలో శిక్షణ పొందుతున్న ఒక ఐపీఎస్ ప్రొబేషనర్, తన సహోద్యోగి అయిన ఉదయ్ కృష్ణారెడ్డి తనను కొంతకాలంగా వేధిస్తున్నాడని అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు తనకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో పాటు, మానసికంగా వేధిస్తూ, దుర్భాషలాడుతున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో జూలై 9న నిందితుడు తనను బలవంతంగా ఒక గదిలోకి లాక్కెళ్లాడని, జుట్టు పట్టుకుని మెడపై కత్తి పెట్టి బెదిరించాడని బాధితురాలు ఆరోపించారు. అంతేకాకుండా, ఆమె ప్రైవేట్ వీడియోలను బలవంతంగా చిత్రీకరించి, ఆమె మొబైల్ ఫోన్ లాక్కుని, ఆ వీడియోలను ఆమె భర్త వాట్సాప్‌కు పంపాడని ఫిర్యాదులో వివరించారు. బాధితురాలి ఫిర్యాదు స్వీకరించిన అత్తాపూర్ పోలీసులు, నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 74, 75, 77, 315(2)తో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 66(ఇ) కింద కేసు నమోదు చేశారు.

## జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం.. 12 మంది మృతి

మొదటిపేజీ తరువాయి - కుండపోత వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో మొత్తం 12 మంది మరణించారు. ఇంకా పలువురి ఆచూకీ తెలియరాలేదు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వందలాది ఇళ్లు, పాఠశాలలు ధ్వంసమవగా, భారీగా ఆస్తి నష్టం సంభవించింది. అధికారుల వివరాల ప్రకారం, పూంచ్ జిల్లాలో 9 మంది మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. రాజౌరీ జిల్లాలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గల్లంతయ్యారు, ఒకరు గాయపడ్డారు. గల్లంతైన వారి కోసం ఆర్మీ, పోలీసులు, స్థానిక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని సురన్‌కోట్ తహసీల్‌లో నష్టం తీవ్రంగా ఉంది. ఈ రెండు జిల్లాల్లో కలిపి 130కి పైగా ఇళ్లు, 18 పాఠశాలలు, అనేక వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ పూర్తిగా స్తంభించిపోయింది. వందలాది ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. సుమారు 127 కనాల్స్ విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. విషయం తెలియగానే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీలో తలపెట్టిన తన నిరసన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హుటాహుటిన జమ్మూకు చేరుకున్నారు. ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయక చర్యలను సమీక్షించారు. బాధితుల ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఇతర రాజకీయ నేతలు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

## రామమందిరం విరాళాల కేసు

మొదటిపేజీ తరువాయి - దుమారం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు



చేపట్టాలని కోరుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంయుక్తంగా లేఖ రాశారు. భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి కానుకల వినియోగంపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌లో రూ.వేల కోట్ల విరాళాల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయని లేఖలో పేర్కొన్నారు. భక్తులు విశ్వాసంతో సమర్పించిన కానుకలపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన వల్ల లక్షలాది మంది భక్తులు మోసపోయిన భావనలో ఉన్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ట్రస్ట్ ఏర్పాటును పార్లమెంట్‌లో ప్రధానమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ట్రస్ట్ సభ్యుల నియామకాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిగాయని పేర్కొన్నారు. ట్రస్ట్‌లోని పలువురు సభ్యులకు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌తో సంబంధాలు ఉన్నాయని లేఖలో ఆరోపించారు. మాజీ ప్రధాన కార్యదర్శి కూడా ప్రధానమంత్రికి సన్నిహితుడేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మౌనం సరికాదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై పూర్తిస్థాయి స్వతంత్ర విచారణకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నగదు, బంగారం, వెండి సహా భక్తులు సమర్పించిన అన్ని కానుకల లెక్కలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. పదవులు, పలుకుబడి చూడకుండా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. విరాళాల లెక్కల్లో అక్రమాలు జరిగి సుమారు రూ.7 కోట్ల విలువైన నగదు, నగలు దారి మళ్లినట్లు సమాచారమొచ్చిన తర్వాత ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ట్రస్ట్ ఖాతాల పరిశీలనతో పాటు నగదు లెక్కింపు కేంద్రాల పనితీరును కూడా ఆ బృందం పరిశీలిస్తోంది. ఈ కేసు పురోగతిపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు కూడా కోరింది. ఇప్పటివరకు ఆలయ సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు, ట్రస్ట్‌కు అనుబంధంగా పనిచేసే వ్యక్తులు కలిపి ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. నగదు లెక్కింపు సమయంలో భద్రతా లోపాలు, అనధికార ప్రవేశం జరిగినట్లు దర్యాప్తులో గుర్తించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నగదు లెక్కింపు కేంద్రాల్లో బయోమెట్రిక్ నమోదు, తప్పనిసరి తనిఖీలు, పోలీసు పర్యవేక్షణ వంటి అదనపు భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.

# రామాయపట్నం పోర్టుపై జగన్ ట్వీట్

మొదటిపేజీ తరువాయి - జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు.

**మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం**

నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన వివరించారు. ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

**పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు**

రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు. అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు. వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

**రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం**

ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

# తిరుమలలో గదుల కేటాయింపు ఇక సులభతరం

ఇబ్బందులకు టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానమ్స్) స్వస్తి పలికింది. గదుల కోసం కేంద్రీయ విచారణ కార్యాలయం (సీఆర్వో) వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకుండా, సులభతరమైన, ఆధునిక సాంకేతికతతో కూడిన నూతన విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఈ విధానం ద్వారా ఉప విచారణ కార్యాలయాల ద్వారా భక్తులకు వేగంగా గదులను కేటాయిస్తూ వారి సమయాన్ని, శ్రమను ఆదా చేస్తోంది.

**రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా..**

వసతి గది కావాలనుకునే భక్తులు ముందుగా తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి గదులు అందుబాటులో ఉన్నంత వరకు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. క్యూలైన్‌లో తమ వంతు వచ్చిన తర్వాత, భక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా దాని జిరాక్స్ కాపీతో పాటు, ఫోన్ నంబర్‌ను అక్కడి కౌంటర్‌లో అందించాలి. అనంతరం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా వారి వివరాలను నమోదు చేసుకుంటారు. ఈ సమయంలో భక్తులు తమకు కావాల్సిన గది కేటగిరీని ఎంచుకోవచ్చు.

**కేటగిరీ:** రూ.50, రూ.100 అద్దె గల గదులు ఉంటాయి. దీ కేటగిరీ: రూ.1000 అద్దె గల గదులు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రక్రియ పూర్తి కాగానే, రిజిస్ట్రేషన్ విజయవంతమైనట్లు నిర్ధారిస్తూ భక్తులకు ఒక అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్ ఇస్తారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సౌకర్యార్థం టీటీడీ తాగునీరు, అల్పాహారం, మరుగుదొడ్ల వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేసింది.

**గది కేటాయింపు సమాచారం**

రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక, భక్తులు సీఆర్వో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన డిజిటల్ డిస్ ప్లే బోర్డులను గమనిస్తూ ఉండాలి. రిజిస్ట్రేషన్ క్రమ సంఖ్యల వారీగా గదులు కేటాయించబడుతున్న సమాచారం ఈ బోర్డులపై కనిపిస్తుంది. తమ రిజిస్ట్రేషన్ నంబర్ డిస్ ప్లే అయిన 15 నిమిషాల్లోపే, వారు నమోదు చేసిన ఫోన్ నంబర్‌కు గది కేటాయింపునకు సంబంధించిన పూర్తి వివరాలతో ఒక ఎస్ఎంఎస్ వస్తుంది. ఒకవేళ ఎస్ఎంఎస్ రాకపోయినా, భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సీఆర్వో వద్ద ఉన్న కియోస్క్ మెషీన్లలో తమ అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌ను స్కాన్ చేయడం ద్వారా గది కేటాయించిన ఉప విచారణ కార్యాలయం వివరాలు తెలుసుకోవచ్చు.

**ఉప విచారణ కార్యాలయంలో చెల్లింపు**

ఎస్ఎంఎస్ లేదా కియోస్క్ ద్వారా సమాచారం అందిన తర్వాత, భక్తులు నేరుగా తమకు గది కేటాయించిన ఉప విచారణ కార్యాలయానికి వెళ్లాలి. అక్కడ గది అద్దె రుసుమును తప్పనిసరిగా ఆన్‌లైన్ పద్ధతిలో (ఫోన్ పే, గూగుల్ పే, యూపీఐ, క్రెడిట్/డెబిట్ కార్డు) మాత్రమే చెల్లించాలి. నగదు చెల్లింపులకు అవకాశం లేదు. రుసుము చెల్లించిన వెంటనే వారికి గది తాళాలు అందజేస్తారు.

**తిరుమలలోని ప్రధాన ఉప విచారణ కార్యాలయాలు**

అంజనాద్రి నగర్ కాటేజస్ (ఏఎన్‌సీ) శేషాద్రి నగర్ కాటేజస్ (ఎస్‌ఎన్‌సీ) శంఖుమిట్ట కాటేజస్ (ఎస్‌ఎంసీ) గరుడాద్రి నగర్ కాటేజస్ (జీఎన్‌సీ) సుదర్శన, గోవర్ధన్, కల్యాణి సత్రాలు సప్తగిరి, రామ్ భగీచా, వరాహ స్వామి విశ్రాంతి గృహాలు కౌస్తుభం, పాంచజన్యం, నందకం విశ్రాంతి గృహాలు

**భక్తులు పాటించాల్సిన ముఖ్య నిబంధనలు**

గది పొందడానికి భక్తుడికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. ఒంటరి వ్యక్తులకు, అవివాహితులకు గదులు కేటాయించరు. ఒకసారి గది పొందిన వ్యక్తి, తిరిగి 30 రోజుల వరకు మరో గదిని పొందలేరు. కుటుంబం నుంచి ఒక వ్యక్తి మాత్రమే రిజిస్ట్రేషన్ క్యూలో నిలబడాలి. గదులు 24 గంటల కాలానికి మాత్రమే కేటాయిస్తారు. గడువు దాటితే 200 శాతం, 48 గంటలు దాటితే 400 శాతం అదనపు రుసుము వసూలు చేస్తారు. గదిని పొందిన భక్తుడే స్వయంగా ఖాళీ చేయాలి, లేదంటే కాషన్ డిపాజిట్ తిరిగి ఇవ్వబడదు. తమకు కేటాయించిన గదిని ఇతరులకు ఇవ్వడం నిషిద్ధం. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటారు.

# గాంధీభవన్‌కు రావొద్దు.. నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

మొదటిపేజీ తరువాయి - భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, చివరి బాధ్యత వారిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడాన్ని అవకాశంగా మలుచుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నుంచి 10 మంది ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటూనే ఎంపీలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. బాధ్యతలు నిర్వర్తించని ఎంపీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 ఎస్ఐఆర్ సమావేశాలు నిర్వహించినట్లు సీఎం తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది నాయకులు హైదరాబాద్‌కే పరిమితమై పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 3 వరకు గాంధీభవన్‌కు ఎవరూ రావొద్దని సీఎం స్పష్టం చేశారు. ఛైర్మన్ పదవులు, పార్టీ పోస్టుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగేవారికి నియామకాలు ఉండవని తేల్చిచెప్పారు. జులై 30న మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు పరిశీలిస్తామని వెల్లడించారు. బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) నివేదికలపై మాత్రమే ఆధారపడొద్దని సీఎం సూచించారు. పార్టీ తరఫున పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నివేదికలను కూడా తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. పార్టీ బీఎల్ఏలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని, క్షేత్రస్థాయిలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రానున్న పది రోజులు నాయకులంతా నియోజకవర్గాల్లోనే పర్యటించాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. గాంధీభవన్ బృందం బీఎల్ఏ, బీఎల్ఓ నివేదికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యుత్తమంగా పనిచేసిన 100 మంది బీఎల్ఏలకు రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పించడంతో పాటు ఆయనతో ఫొటో దిగే అవకాశం కూడా ఇస్తామని ప్రకటించారు.

# ఎంఓయూను అమెరికానే ఉల్లంఘించిందన్న ఇరాన్

మొదటిపేజీ తరువాయి - ఇరాన్ ప్రజలకు విడుదల చేసిన సందేశంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. జూన్ 18న ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య కుదిరిన ఎంఓయూను అమెరికా పదేపదే ఉల్లంఘిస్తోందని విమర్శించారు. ఈ చర్యతో అమెరికా అసలు స్వరూపం మరోసారి బయటపడిందని, ఒప్పందాలను ఉల్లంఘించడం, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఆ దేశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని కొనసాగిస్తూ ఇరాన్‌పై మరింత ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తే మరచిపోలేని గుణపాఠం నేర్పుతామని ఖమేనీ హెచ్చరించారు. రెసిస్టెన్స్ ఫోర్సెస్‌తో కలిసి తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ ఎంఓయూ ప్రకారం 60 రోజుల్లో తుది ఒప్పందంపై ఇరు దేశాలు చర్చలు జరపాల్సి ఉంది. అయితే ఇటీవల ఇరాన్‌పై అమెరికా వరుసగా దాడులు చేయగా, ప్రతిగా ఇరాన్ కూడా గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. అమెరికా ఇప్పటికే ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించినందున తాము కూడా ఎంఓయూ కింద ఉన్న నియమాల అమలును నిలిపివేసినట్లు ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది తెలిపారు. ప్రస్తుతం తమ ప్రాధాన్యం దేశ రక్షణేనని, చర్చల గురించి ఎలాంటి ప్రక్రియ కొనసాగడం లేదని ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

# న్యూయార్క్ లో అడుగుపెడితే నెతన్యాహు అరెస్ట్?

మొదటిపేజీ తరువాయి - న్యూయార్క్ నగర మేయర్ జోహ్రాన్ మామ్దానీ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. శనివారం 'ది న్యూయార్క్ టైమ్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మేయర్ మాట్లాడుతూ.. నెతన్యాహును ఒక యుద్ధ నేరస్థుడిగా అభివర్ణించారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) ఆయనపై మోపిన ఆరోపణల నేపథ్యంలో, ఆయన ది హేగ్‌లోని జైలుకు వెళ్లాల్సిన వ్యక్తి అని స్పష్టం చేశారు. తన ఎన్నికల ప్రచారంలోనే నెతన్యాహును అరెస్ట్ చేస్తానని మామ్దానీ హామీ ఇచ్చారు. అయితే, ఒక విదేశీ దేశాధినేతను అరెస్ట్ చేసే అధికారం నగర మేయర్‌కు ఉందా లేదా అనే అంశంపై తాము ప్రస్తుతం నగర న్యాయ సలహాదారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. "న్యూయార్క్ నగర చట్టాలు నాకు ఏ మేరకు అనుమతి ఇస్తే.. ఆ మేరకు చర్యలు తీసుకోవడానికి నేను వెనుకాడను" అని మామ్దానీ తేల్చి చెప్పారు. గత కొన్నేళ్లుగా నెతన్యాహు తీసుకున్న నిర్ణయాల వల్లే ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. మేయర్ మామ్దానీ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ శ్రేణులు తీవ్రంగా స్పందించాయి. ఐరాసలో ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కౌంటర్ ఇస్తూ.. "న్యూయార్క్ నగరంలో పెరుగుతున్న యూదు వ్యతిరేకతను (యాంటీ సెమిటిజం) అరికట్టడం చేతకాని మేయర్, కేవలం హెడ్‌లైన్స్‌లో నిలవడం కోసమే ఇజ్రాయెల్‌పై దాడి చేస్తున్నారు. మీ బెదిరింపుల వల్ల ఏమీ మారదు. ప్రధాని నెతన్యాహు సగర్వంగా న్యూయార్క్ వస్తారు, ఐరాసలో ఇజ్రాయెల్ తరఫున గళం విప్పుతారు. ఈ కేసులో ఎవరినైనా అరెస్ట్ చేయాల్సి వస్తే, అది మొదట మేయర్ జోహ్రాన్ మామ్దానీనే" అని మండిపడ్డారు. కాగా, ఒక రేడియో షోలో నెతన్యాహు మాట్లాడుతూ.. మేయర్ మామ్దానీ హమాస్ ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్నారని, ఆయన మనసులో అమెరికాపై తీవ్ర ద్వేషం దాగి ఉందని ఆరోపించారు.



## ఉద్ధవ్ ఠాక్రేకు భారీ షాక్ ఆరుగురు ఎంపీలు షిండే వర్గంలో విలీనం

మొదటిపేజీ తరువాయి - ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో విలీనం కావడానికి స్పీకర్ ఓం బిర్లా శనివారం అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ఠాక్రే వర్గానికి రాజకీయంగా తీవ్ర నష్టం చేకూర్చింది. ఈ పరిణామంతో లోక్‌సభలో ఏక్‌నాథ్ షిండే వర్గం బలం 7 నుంచి 13కి పెరిగింది. అదే సమయంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గం బలం కేవలం ముగ్గురు ఎంపీలకే పరిమితమైంది. దీనివల్ల సభలో అధికార ఎన్డీఏ కూటమి బలం 319కి చేరింది. జూలై 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గత జూన్ నెలలో శివసేన (యూబీటీ)కు చెందిన తొమ్మిది మంది ఎంపీలలో ఆరుగురు తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పార్టీ మౌలిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు షిండే వర్గంలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే తమను షిండే వర్గంలో విలీనం చేయాలని కోరుతూ స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. మరోవైపు, పార్టీ ఫిరాయించిన ఆరుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్ ఠాక్రే స్పీకర్‌ను కోరారు. అయితే, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ (9 మందిలో 6 మంది) తమకు ఉందని రెబల్ ఎంపీలు వాదించారు. తాజాగా లోక్‌సభ టేబుల్ ఆఫీస్ జారీ చేసిన సర్క్యులర్‌లో, ఆరుగురు ఎంపీల విలీనాన్ని స్పీకర్ గుర్తించినట్లు అధికారికంగా వెల్లడించారు.

# నిరుద్యోగ యువతకు వంశి ఆదర్శం




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండల కేంద్రానికి చెందిన నిరుద్యోగ యువకుడు నెలకు 20 వేలు సంపాదిస్తూ కుటుంబానికి ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నాడు వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బూర లక్ష్మీ వెంకటేశం కుమారుడు బూర వంశి వయసు 26 ఇంటర్మీడియట్ చదువు పూర్తి చేసి ఆర్థికంగా కుటుంబ పరిస్థితుల ప్రభావం వలన డిగ్రీ చదవ లేక ఏదో ఒక పని చేసి సమాజంలో గొప్పగా బతకాలని ఆశలు ఎక్కువవుతున్నాయి, సమాజంలో నాకంటూ గుర్తింపు ఉండాలని కష్టపడి పని చేసి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని ప్రతి యువత మనసుల్లో నాటుకపోతున్నాయి. పోరు తెలంగాణ ప్రతినిధి తో వంశీ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ప్రతిరోజు ఉదయం రెండు గంటల పాటు బైక్ పై పాల ప్యాకెట్స్ షాప్ ల ల్లో వేస్తూ అనంతరం కొరియర్ డెలివరీ బాయ్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. పని చేసుకునే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా రుణాలు అందజేస్తే రాష్ట్రంలో నిరుద్యోగ వ్యవస్థ కాస్త అయినా తగ్గుతుందని యువత ఆలోచన.

# డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం


ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేష్..



**మహేశ్వరం, జూలై 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో 2026-27 విద్యా సంవత్సరానికి గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సంగి రమేశ్ తెలిపారు. కళాశాలలో కామర్స్-1, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్-2, ఫిజిక్స్ -1, తెలుగు-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీలో కనీసం 55శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50శాతం మార్కులు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీహెచ్.డి.,నెట్, స్లెట్,సెట్ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తామని పై విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో సంబధిత సబ్జక్టులో పీజీ కలిగిన వారిని పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులకు (సర్వీస్ సర్టిఫికేట్ సమర్పించినట్లయితే) వెయిటేజ్ ఉంటుందని వివరించారు. బీసీ అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలు, అనుభవ ధ్రువపత్రాల ప్రతులతో కూడిన దరఖాస్తులను జూలై 22 సాయంత్రం 5 గంటలలోపు మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సంగి రమేశ్ తెలిపారు. ఎంపిక ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్వహించబడుతుందని అయినా ఒక ప్రకటనలో తెలిపారు.

# క్షేత్రస్థాయి సర్ కార్యక్రమంలో పాల్గొనాలి

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్..



**మహేశ్వరం, జూలై 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క కార్యకర్త ఆగస్టు 3 వరకు సర్ కార్యక్రమంలో పాల్గొనాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం టీపీసీసీ అబ్జర్వర్ జగదీష్, సర్ నియోజకవర్గం ఇన్చార్జ్ దేప భాస్కర్ రెడ్డితో కలిసి తుక్కు గూడ కార్యాలయంలో మండల ఇన్చార్జిలతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ జగదీష్ మాట్లాడుతూ.. సర్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని తప్పులు దొర్లకుండా చూడాలని కోరారు. ఇన్చార్జ్ లపై అబ్జర్వర్లను పెట్టడం వల్ల ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వెళుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంచార్జి అబ్జర్వర్ కనీసం 25 ఇండ్లకు రోజుకు వెళ్లే విధంగా ఒక ప్లాన్ చేసుకోవాలని ఆయన సూచించారు. సీఎం సూచనలను వివరించారు. నియోజకవర్గంలో సర్ అబ్జర్వర్లుగా దేప భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, బొక్క జంగారెడ్డి లను నియమించారు. 17 మంది డివిజన్ అధ్యక్షులు, 17 మంది అబ్జర్వర్లు, 540 మంది బూత్ స్థాయి బి ఎల్ ఏ లతో ఓటర్ సమగ్ర సవరణ బాధ్యతలను సమన్వయం చేసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు.

# కిసాన్ నగర్ గ్రామంలో రాజ్యసభ నిధులతో ఈద్గాలో బోరు పనులు ప్రారంభం



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ ( భూమేశ్వర్) :** బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలోని ముస్లిం మైనారిటీల ఈద్గాలో రాజ్యసభ సభ్యుడు కె, ఆర్, సురేష్ రెడ్డి మంజూరు చేసిన నిధులతో సోమవారం బోరు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,సర్పంచ్ రామరాజు గౌడ్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు,మైనారిటీ కమిటీ అధ్యక్షుడు మస్రత్, నాయకులు షేక్ రహిముద్దీన్,ఖాళీద్,షేక్ బాబా,వాహెద్,హమీద్,జాహెద్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ కేంద్రాన్ని పరిశీలించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ కేంద్రాన్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరిశీలించారు. మండలంలో మిగిలిపోయిన ఒకటి,రెండు శాతం ఓటర్ల ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని బిఎల్వో, బిఎల్ఏ లకు తగు సూచనలను అందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ముంతాజోద్దీన్,రెవిన్యూ సిబ్బంది,బి ఎల్ ఓ,బి ఎల్ ఏలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొలాలకు నీరందకా పూర్తిస్థాయిలో నష్టపోయే ప్రమాదం ఆరుతడి పంటల సాగే రైతులకు శ్రీ రామ రక్ష



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ప్రస్తుత తీవ్ర ఎలినినో ప్రభావం తో ప్రస్తుత జూలై మాసం తో పాటు రాబోవు రెండు మాసలలో కూడా అంటే ఆగష్టు ,సెప్టెంబర్ మాసలలో కూడా వర్షాలు పడే పరిస్థితి లేదని భారత వాతావరణ శాఖ హెచ్చరించుచున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా లో రైతులు సోదరులు తమ బావులు , బోర్ల క్రింద ఎట్టి పరిస్థితి లో వరి పంట సాగు చెయ్యవద్దని, వరికి బదులుగా మొక్కజొన్న, కందులు, ఇతర పప్పు దినుసుల పంటలు,నువ్వులు, జొన్నలు, కూరగాయలు పంటలు మాత్రమే సాగు తెలంగాణ ప్రభుత్వం రైతులకు విన్నవించుకుంటున్నది. ఒకవేళ ప్రస్తుత పరిస్థితి లో బావుల ,బోర్ల కింద వరి పంట సాగు చేస్తే. కచ్చితంగా పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఎందుకంటే ప్రస్తుతంజూలై మాసంలో , వచ్చే రెండు నెలల్లో కూడా వర్షాలు లేకపోవడం వలన ప్రాజెక్టులకు నీరు చేరదు,చెరువులు నిండవు, కాలువల పారకం ఉండదు. ఈ ప్రస్తుత తీవ్ర ఎలినినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రత వలన భూగర్భ జలాలు విపరీతంగా కిందికి వెళ్లిపోతాయి, బావులలో నీరు రోజు రోజుకి ఇంకిపోతు. ప్రస్తుతం నీరు వరి పంటకు సరిపోయిన చివరి దశలో నీరు సరిపోక పొట్ట దశ నుండి కష్టాలు ప్రారంభమై పంట పూర్తిగా ఎండి పోతుంది. కొద్దో గొప్పో నీరు బావుల లు బోర్లలో ఉన్నా కూడా ప్రాజెక్టుల్లో నీరు చేరకపోవడం వలన జలవిద్యుత్ ఉత్పత్తి కుంటూపడుతుంది తద్వారా పంపు మోటర్లు నడిచే పరిస్థితి ఉండదు. పై మూడు కారణాల వలన వరి పంట అత్యవసర పరిస్థితుల్లో పొట్టదశ నుండి నీరు లభ్యమయ్యే పరిస్థితి ఉండక పూర్తి నష్టం కలుగుతుంది. అందుకే వరి పండించే రైతు సోదరులు ఈ ప్రస్తుత తీవ్ర ఎలినినో పరిస్థితి బోర్ల , బావుల క్రింద వరి పంట ఎట్టి పరిస్థితుల్లో వేయవద్దని ఒకవేళ వేస్తె రాబోవు ప్రమాదం గురించి మీకు విన్నవించుకుంటున్నాం ఒక విధంగా హెచ్చరించుచున్నాం .

# యశోద బాయి, కిషన్ లాహోటి గార్ల స్మారకార్థముగా చెన్నూరు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::** 60 మంది కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలింపులి తేది.20.07.2026 సోమవారం నాడు చెన్నూరు లయన్స్ క్లబ్ కరీంనగర్ లోని రేకుర్తి ఉదార నేత్ర వైద్యశాల వారి సౌజన్యంతో, వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ సహకారంతో చెన్నూరు లోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించగా 120 బి పి,షుగర్, కంటి పరీక్షల అనంతరం 60 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు రేకుర్తి ప్రతినిధి ప్రభాకర్ మరియు చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ గార్లు ప్రకటించారు.నేడు రేకుర్తి ఆసుపత్రి బస్సు ద్వారా ఉచిత ప్రయాణంతో రేకుర్తి చేరుకుంటారు.రేపు కంటి ఆపరేషన్స్ అవుతాయి.బుధవారం నాడు చెన్నూరుకు తిరిగి వస్తారని చెన్నూరు క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ తెలిపారు. చెన్నూరులో జరిగిన ఉచిత కంటి శిభిరం నిర్వహణ అయిన ఖర్చును చెన్నూరు ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ లాల్ లహోటి సోదరుడు డాక్టర్ ఓం లహోటి గార్ల నానమ్మ యశోద బాయి,తాతయ్య కిషన్ లాహోటి జ్ఞాపకార్థం సుమారు






15,000 రూపాయలు స్పాన్సర్ చేసినందుకు క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ మరియు జోన్ చైర్ పర్సన్ లయన్ జాడి తిరుపతి ప్రత్యేకంగా హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ప్రముఖ వైద్యులు శంకర్ లాల్ లాహోటి, రీజియన్ చైర్ పర్సన్ లయన్ గుర్రాల చక్రాధర్,



జోన్ చైర్ పర్సన్ లయన్ జాడి తిరుపతి, 320జి జిల్లా కాబినెట్ సభ్యుడు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, క్లబ్ కార్యదర్శి లయన్ కప్ప ప్రతాప్ సింగ్, కోశాధికారి లయన్ సొడం శ్రీనివాస్, సభ్యులు లయన్ సొడం సంతోష్, లయన్ ఎన్నం సతీష్, సామాజిక కార్యకర్తలు శ్రీమతి నిమ్మల విశాల, ముత్యాల శ్రావణి, కొమ్మెర నవీన్, రావుల మధుకర్, కోడిపెల్లి బాణయ్య, అమాన్,మోర్ల మదూకర్, పి హెచ్ సి సిబ్బంది శ్రీ బి. బాలు హెచ్ ఈ ఓ, శ్రీ డి. మహేందర్ యం ఎల్ హెచ్ పి,ఆశా సబ్బంది కె. లావణ్య, డి రాధ, కె బాలమణి,యం. కవిత తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం



60 మందిని ఆపరేషన్ కోసం తరలింపు.

**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** యశోద బాయి, కిషన్ లాహోటి స్మారకార్థముగా చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం ను నిర్వహించారు. సోమవారం నాడు చెన్నూరు లయన్స్ క్లబ్ కరీంనగర్ లోని రేకుర్తి ఉదార నేత్ర వైద్యశాల వారి సౌజన్యంతో, వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ సహకారంతో చెన్నూరు లోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఈ ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించారు. ఇందులో 120 మందికి బి పి,షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు అందులో 60 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు రేకుర్తి ప్రతినిధి ప్రభాకర్



మరియు చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ ప్రకటించారు.వీరిని రేకుర్తి ఆసుపత్రి కి తరలించారు.వీరికి కంటి ఆపరేషన్స్ నిర్వహించి బుధవారం నాడు వారిని వారి స్వస్థలాలకు పంపిస్తామని క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ తెలిపారు. చెన్నూరులో జరిగిన ఉచిత కంటి శిభిరం నిర్వహణ అయిన ఖర్చును చెన్నూరు ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ లాల్ లహోటి సోదరుడు డాక్టర్ ఓం లహోటి నానమ్మ యశోద బాయి,తాతయ్య కిషన్ లాహోటి గార్ల జ్ఞాపకార్థం సుమారు 15,000 రూపాయలు స్పాన్సర్ చేసినందుకు క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ మరియు జోన్ చైర్ పర్సన్ లయన్ జాడి తిరుపతి ప్రత్యేకంగా హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ప్రముఖ వైద్యులు శంకర్ లాల్ లాహోటి, రీజియన్ చైర్ పర్సన్ లయన్ గుర్రాల చక్రాధర్, జోన్ చైర్ పర్సన్ లయన్ జాడి తిరుపతి, 320జి జిల్లా కాబినెట్ సభ్యుడు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, క్లబ్ కార్యదర్శి లయన్ కప్ప ప్రతాప్ సింగ్, కోశాధికారి లయన్ సొడం శ్రీనివాస్, సభ్యులు లయన్ సొడం సంతోష్, లయన్ ఎన్నాం సతీష్, సామాజిక కార్యకర్తలు నిమ్మల విశాల, ముత్యాల శ్రావణి, కొమ్మెర నవీన్, రావుల మధుకర్, కోడిపెల్లి బాణయ్య, అమాన్,మోర్ల మదూకర్, పి హెచ్ సి సిబ్బంది బి. బాలు హెచ్ ఈ ఓ, డి. మహేందర్ యం ఎల్ హెచ్ పి,ఆశా సబ్బంది కె. లావణ్య, డి రాధ, కె బాలమణి,యం. కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల త్యాగాలకు ప్రభుత్వం న్యాయం చేయాలి: గుండేటి ఐలయ్య యాదవ్



**జూలై 20 పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమస్యలు, డిమాండ్లపై కమిటీ సభ్యులకు సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, 2001 నుంచి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలకు ప్రభుత్వం తగిన గౌరవం కల్పించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులతో సమానంగా గుర్తించాలని కోరారు. అలాగే 250 గజాల ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్ పాస్, రైలు పాస్, గౌరవ వేతనం, ఉచిత వైద్యం, సంక్షేమ పథకాలలో ప్రత్యేక వాటా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో విశేష సేవలందించిన జర్నలిస్టులకు కూడా ఉద్యమకారులతో సమాన గుర్తింపు ఇవ్వాలని, ప్రతి జిల్లాలో ఉద్యమకారుల సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా చీమ శ్రీనివాస్, గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీపై పూర్తి విశ్వాసం ఉందని, ఉద్యమకారుల త్యాగాలకు న్యాయం చేసే చారిత్రాత్మక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు కమిటీ సభ్యులకు తెలియజేశారు.

# కామారెడ్డి జిల్లా పెతిక కుల నూతన అధ్యక్ష ఎన్నికపై దోమకొండ గ్రామ పెతిక కుల సభ్యుల వ్యతిరేకంగా తీర్మానం



**దోమకొండ జులై 20.(పోరు తెలంగాణ న్యూస్:) :** రాష్ట్ర పెతిక కార్యవర్గం 12/7/2026 నాడు నిజామాబాద్ జిల్లా పెతిక సంఘంలో కామారెడ్డి జిల్లా అధ్యక్ష పదవికి పిన్నెం.రామచంద్రం ఎన్నుకోవడం పై

**ఆదివారం అనగా 19/7/2026 రోజు**

దోమకొండ గ్రామ పెతిక కుల సదర్ మూడు పాండీల అధ్యక్ష కార్యదర్శులు మరియు సలహాదారులు సభ్యులందరు కలిసి కామారెడ్డి జిల్లా పెరికకుల సంఘం అధ్యక్షునిగా నవంబర్ 2025 లో పోతురాజు వెంకటేష్ గారిని ఏకగ్రీవంగా కామారెడ్డి జిల్లా లో గల వివిధ గ్రామాల సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకున్న విషయం గుర్తు చేస్తూ దోమకొండ పెతిక కుల సదర్ మూడు పాంఢీల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కార్యవర్గం తీసుకున్న నిర్ణయం పై వ్యతిరేకిస్తూ పదవి కాలం ముగిసేంత వరకు కామారెడ్డి జిల్లాలో పోతరాజు వెంకటేష్ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతారని తీర్మానించడం అయినది.


# వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు ఘన సత్కారం



**పోరు తెలంగాణ జూలై 20 :** ఈరోజు వరంగల్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ సంపత్ రావు వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలో నల్లగొండ సమ్మయ్య కు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసినందుకు గాను 2026 సంవత్సరం లూసియానా యూనివర్సిటీ( అమెరికా ) వారు పూణేలో హరిత మిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రధానం చేసిన శుభ సందర్భంలో వరంగల్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ గుజ్జ సంపత్ రావు కార్యాలయం ఆవరణంలో శాలువతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ నెక్కొండ మండలం గుండ్ర పల్లి గ్రామానికి చెందిన నల్లగొండ సమ్మయ్య వృత్తి రీత్యా నెక్కొండ మండల పశు వైద్యం గోపాలమిత్ర గా పనిచేస్తూ టెక్నికల్ గా మేలు జాతి దూడలను అందించడం పాడి పశువులు కాడి ఎద్దులు రైతులకు రుజువు చేసిన ఘనత గొప్పదన్నారు. అంతే కాకుండా ఇతను పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతూ మొక్కలు నాటి చెట్లను పెంచడం మానవాళి పశుపక్షాదులకు మంచి గాలి నీడనీ ఫలములు అందించడం గొప్ప విషయం అన్నారు. ఇతని సేవ దేశానికి ఆదర్శనీయమని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనాథ్ అకౌంటెంట్ గౌతమి ఆఫీస్ సబార్డినేట్ రాజు మూర్తి గోపాలమిత్ర సూపర్వైజర్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎతం శివకృష్ణ





BHARATIYA JANATA PARTY- TELANGANA
Dr.ShyamprasadMukherjiBhavan, Kattelamandi, HYD-500 001
040-24653535 fax: 040-24653929, email: bjptsonline@gmail.com

Date : 20.07.2026

**Press Release**

Yuva Morcha District Presidents

As instructed by Sri N. RamchanderRao, Ex.MLC, BJP State President, the Yuva Morcha District Presidents are hereby announced.

| # | District | Name of the President |
|---|---|---|
| 1 | Adilabad | Sri Kalla Sai Krishna |
| 2 | Mancherial | Sri Y. Shivakrishna |
| 3 | Nirmal | Sri Doddikindi Niranjan Reddy |
| 4 | Nizamabad | Sri Ratnagari Vamshi |
| 5 | Kamareddy | Sri Nandi Venu |
| 6 | Karimnagar | Sri Sanga Naresh |
| 7 | Jagityal | Sri Ettidi Raju |
| 8 | Rajanna Siricilla | Sri Raji Reddy Ragula |
| 9 | Sanga Reddy | Sri Borra Praveen |
| 10 | Medak | Sri K. Srinivas Goud |
| 11 | Ranga Reddy Urban | Sri Sairam Goud |
| 12 | Ranga Reddy Rural | Sri Burra Abhinay |
| 13 | Medchal Rural | Sri Ragam Arjun |
| 14 | Nalgonda | Sri Kambalapally Sathish Kumar |
| 15 | Suryapet | Sri Gunaganti Prudhvi |
| 16 | Yadadri Bhongir | Sri Dayala Kumara Swamy |
| 17 | Mahabubnagar | Sri Kodipela Srinath |
| 18 | Jogulamba Gadwal | Sri Kammapadupalle Babul Reddy |
| 19 | Nagar Kurnool | Sri Dannoju Naresh Chary |
| 20 | Narayanpet | Sri M. Bharath Kumar |
| 21 | Warangal | Sri Bharathveer Arragolla |
| 22 | Jangaon | Sri Allaboina Harish |

**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** మంచిర్యాల జిల్లా బీజేవైఎం అధ్యక్షుడిగా చెన్నూర్ పట్టణ కౌన్సిలర్ ఎతం శివకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్య తలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నేతలకు శివకృష్ణ ధన్య వాదాలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బీజేవైఎంను బలోపేతం చేసేందుకు, యువతను భాగస్వాములను చేసేందుకు ముమ్మరంగా కృషి చేస్తానన్నారు.

# భవన నిర్మాణ కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి, లేబర్ కోట్లను రద్దు చేయాలి

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలను విడనాడాలి**

**చంద్రశేఖర్ సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు.**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 (పోరు తెలంగాణ న్యూస్) :** భవన నిర్మాణ సిఎస్ సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్ విక్టర్ సార్ గారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద భీమా మరణానికి 10 లక్షలు సహజమానానికి రెండు లక్షల పెంచుతూ శాశ్వత పక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12 ను జూలై తేదీ 22 7 2025 నా విడుదల చేసింది ఈ జీవోను విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు ట్రయల్ బేజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా 346 కోట్లు ప్రైవేటు బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు 1996 భవన నిర్మాణ కార్మికులు కేంద్ర చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం దుర్మార్గం కార్మికులకు అవసరంలేని సిఎస్ సంస్థ హెల్త్ టెస్టులు చేస్తూ బోర్డు నిధులను దుబ్బాక చేస్తున్నారు తక్షణమే సిఎస్ హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు 1996 బాండ్ల నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని నియమించి వా నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులు ఖర్చు చేయాలి కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కంపెనీ నియమించకుండా ప్రభుత్వము కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా 2029 నుండి 2025 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 20 లక్షలు మంది ఉండగా 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం 239 రూపాయలు చొప్పున 15 లక్షల మంది కార్మికులకు 346.36 కోట్లు ప్రైవేటు బీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారు 13 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారు ప్రస్తుతం బోర్డు అమలు చేస్తున్న 12 రకాల స్కీముల్లో నాలుగు మాత్రమే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి మిగతా ఎనిమిది స్కీములైన వివాహ కానుక ప్రస్తుత కానుక హాస్పిటల్ ఖర్చులు దాన సంస్కారాల ఖర్చులు వంటి తదితర స్కీములను ప్రభుత్వం బోర్డు అధికారులు కార్మికులకు అందకుండా చేస్తున్నారు కార్మికులకు హెల్త్ టెస్టుల పేరుతో సిఎస్ఐ సంస్థకు 463 కోట్లు దోచుపెట్టారు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దారిమల్లిస్తూ కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు అని అన్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేపదకాలు అందించాలి అక్రమంగా భీమా కంపెనీలకు ఇచ్చిన 36 కోట్ల బోర్డులో జమ చేయాలి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి రెన్యూవల్ కానీ 13 లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధ ప్రతిపాదన రెన్యువల్ చేయాలని లేకపోతే కార్మికులందరిని సవరించి పెద్ద ఎత్తున ఆందోళనలో పోరాటాల నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సాయిబాబా ఈశ్వర్ భూపతి రెడ్డి శివరాజు లింగం భూమయ్య రమేష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ, ఎన్ఐటీ లలో సీట్లు సాధించిన గౌతమి విద్యానికేతన్ విద్యార్థులు



**పోరు తెలంగాణ నెక్కొండ,జూలై 20:** దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలు ఐఐటీ, ఎన్ఐటీలలో సీట్లు సాధించిన నెక్కొండ మండలకేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు నూతన్ వర్మ, సహజల్ యోధన్ శాస్త్రి లను మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ సోమవారం ఘనంగా సన్మానించారు. నూతన్ వర్మ ఐఐటి ధార్వాడ్, సహజల్ యోధన్ శాస్త్రి వరంగల్ ఎన్ఐటిలో సీట్లు దక్కించుకున్న సందర్భంగా పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ నగరాలు , పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ విద్యను అందించడం చాలా గర్వకారణం అన్నారు. పాఠశాల విద్యనంతా గౌతమి విద్యానికేతన్ లో పూర్తిచేసి ఐఐటి ,ఎన్ఐటి లలో సీట్లు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. కరెస్పాండెంట్ ఆనంతుల మురళీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉన్నత లక్ష్యాలతో కూడిన విద్యను అందించడమే తమ పాఠశాల ధ్యేయం అన్నారు. నగరాలకు ధీటుగా గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ తరగతులతో విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాలగా గౌతమి విద్యానికేతన్ నిలుస్తుందని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఐఐటీ, ఎన్ఐటీ,నీట్ లక్ష్యంగా విద్య అందిస్తున్నా మన్నారు.. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనిల్, శ్యామ్ పాషా, మధు, యాకుబ్ పాషా, సురేష్, ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రతి వారం ఆశా కార్యకర్తలు కనీసం 30 ఇళ్లను సందర్శించి అవగాహన కల్పించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో 85 శాతం ప్రసవాలు జరిగేలా లక్ష్యంతో పనిచేయాలి**

**వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి//పెద్దపల్లి :** సీజనల్ వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రతే ప్రధాన ఆయుధమని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గుముఖం పడతాయని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డ్రైడే కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా నీటి నిల్వలు ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ప్రతి ఆశా కార్యకర్త కనీసం 30 ఇళ్లను సందర్శించి దోమల నివారణ, పరిశుభ్రత, నీటి నిల్వల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆశా కార్యకర్తల పనితీరును సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో క్రాస్ వెరిఫికేషన్ చేసి కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోందో లేదో నిర్ధారించాలని ఆదేశించారు. పెద్దపల్లి, రామగుండం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ రోగుల సంఖ్య అధికంగా ఉన్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ సేవలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. పీహెచ్‌సీలలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా జిల్లా ఆసుపత్రులపై ఉండే రోగుల ఒత్తిడిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల శాతాన్ని 85 శాతానికి పెంచే లక్ష్యంతో పనిచేయాలని, గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. హెచ్‌పీవీ టీకాల స్వీకరణను పెంచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఎన్‌సీడీ కార్యక్రమం కింద అవసరమైన మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పవిత్ర, సంబంధిత డాక్టర్ లు ,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నీనో ప్రభావం తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పని చేయాలి

**స్పెషల్ ఆఫీసర్ ఇలంబర్తి....**



**పోరు తెలంగాణ జులై 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ మండలంలోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో సోమవారం ఎల్‌నీనో ప్రభావ తీవ్రతను తగ్గించే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారి ఇలంబర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వర్షాభావ పరిస్థితులు, తాగునీటి సమస్యలు, వ్యవసాయ రంగంపై పడే ప్రభావం వంటి అంశాలను ముందుగానే అంచనా వేసి, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు. ప్రతి శాఖ తన కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్‌సాగర్ ఈ అంశాన్ని ప్రజల సంక్షేమ దృక్పథంతో చూడాలని, రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు వరకు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పెసర్లు, కందులు వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అటవీ హక్కుల చట్టం కింద హక్కులు పొందిన రైతులకు రైతు భరోసా నిధులు అందించాలని అధికారులను ఆదేశించారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ పోడు భూముల సమస్యలపై చర్చ జరుగుతున్న సమయంలో అటవీ శాఖ అధికారులు గైర్హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులు యూరియా ఎరువుల పంపిణీ కోసం వ్యవసాయ శాఖ కార్యాలయంలో తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత శాఖల సమన్వయంతోనే ఎల్‌నీనో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోగలమని, ప్రభుత్వ సూచనలు ప్రతి గ్రామానికి చేరేలా మీడియా ప్రచారం నిర్వహించాలని కోరారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని, భూగర్భ జలాల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంచాలని ఆదేశించారు. వ్యవసాయం, ఉద్యానవనం, తాగునీరు, విద్యుత్, పశుసంవర్ధక, ఆరోగ్యం, అటవీ, పంచాయతీరాజ్, పురపాలక, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు తమ తమ శాఖల ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మందమకరందు, ఉమ్మడి జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కిసాన్ నగర్ ఈద్గాలో రాజ్యసభ సభ్యుల నిధులతో బోరు పనుల ప్రారంభం



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) :** బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని ముస్లిం మైనారిటీల ఈద్గా ప్రాంగణంలో రాజ్యసభ సభ్యులు కె.ఆర్.సురేష్ రెడ్డి నిధులతో వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో సోమవారం బోరు బావి తవ్వకం పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ పనులకు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,స్థానిక సర్పంచ్ రామరాజు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈద్గా ప్రాంగణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా రాజ్యసభ నిధులు మంజూరు చేసినందుకు కె, ఆర్,సురేష్ రెడ్డికి,ప్రశాంత్ రెడ్డికి, మైనారిటీ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు,మైనారిటీ కమిటీ అధ్యక్షుడు మస్రత్, ఉప సర్పంచ్ స్వామి,నాయకులు షేక్ రహిముద్దీన్, ఖాలీద్, షేక్ బాబా, వాహెద్, హమీద్, జాహెద్, మధు, హసీబ్, ముజీబ్, మున్వర్, ముంతాజ్, యాదగిరి, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండోజల్ మందులను పంపిణీ చేసిన సర్పంచ్ లక్ష్మమ్మ



**మహేశ్వరం, జూలై 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల మందులను పంపిణీ చేయడం జరుగుతుందని కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ తెలిపారు. సోమవారం నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆల్బెండోజల్ మందులను పంపిణీ చేశారు. చిన్నపిల్లలలో పేగు పురుగుల సమస్యలను తగ్గించుట కొరకు ఆల్బెండోజల్ మందులను వాడాలని ఆమె తెలిపారు. రక్తహీనత, పోషకాహార లోపాలను తగ్గించుటకు పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు ఈ మందులు సహాయపడతాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, టీచర్లు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జూలై 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్లలో ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి బి ఎల్ ఓ లకు అందజేశారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డితో కలిసి ఆమె చేవెళ్లకు చేరుకున్నారు. అనంతరం ఫారాన్ని నింపి కౌకుంట్లలో బీఎల్ఓలకు అందించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## గూడెంలో విగ్రహాల ప్రతిష్టాపన



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండలం గూడెం బీరన్న దేవాలయంలో సోమవారం నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీరన్న దేవుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అక్క మహంకాళి, బోగన్న, బెస్త బోయలు విగ్రహాలను రూ.55వేల తో కొక్కరకొండ సునీత రఘుపతి దంపతులు భక్తితో అందజేశారు అలాగే , బీరన్న కామరాతి విగ్రాల ను రూ.30వేల తో వీరముష్టి పద్మ తిరుపతి దంపతులు అందజేశారు. విగ్రహ దాతలను మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి



**మహేశ్వరం, జూలై 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మంత్రి సువర్ణ, భర్త యాదయ్య కుమారుడు బన్నీ ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితమై మతిస్థిమితం కోల్పోయాడు. విషయం తెలుసుకున్న పెండ్యాల గ్రామ సర్పంచ్ జైతారం జగన్ మోహన్ రెడ్డి తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంత్రి అనసూయ అంజయ్య, మాజీ సర్పంచ్ రాజయ్య వార్డు సభ్యుడు నరసింహ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి బాల్ రాజ్, శ్రీనివాస్, దేవేందర్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

# ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో ఉత్తమం








**ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు**

**ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ కార్యాచరణపై సుదీర్ఘ సమీక్ష**

**పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు**

**నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ప్రతినిధి:జూలై 20 : (పోరు తెలంగాణ న్యూస్:)** : సూపర్ ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష సమావేశం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి, నగర మేయర్ కే.ఉమారాణి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎస్పీ రాజేష్ చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన, ఆర్.డబ్ల్యూ.ఎస్, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్ నాల, పోచారం, సింగీతం, కల్యాణి, రామడుగు, అలీసాగర్, మంచిప్ప, మాసాని తదితర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి, తాగునీటి సరఫరా తీరుతెన్నులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటలకు అందిస్తున్న ప్రోత్సాహం, విద్యుత్ డిమాండ్ – సరఫరా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. తక్కువ నీటితో ఏయే పంటలను సాగు చేయవచ్చు, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేయవచ్చు అనే విషయాలను వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు, ఆదర్శ రైతులు తమ అనుభవపూర్వక అంశాలను వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. రైతు బాగుంటేనే సమాజంలోని అన్ని వర్గాల వారు బాగుంటారని, అందుకే ప్రస్తుత పరిస్థితులను రైతులు సమర్థవంతంగా ఎదుర్కొనేలా వారికి అధికార యంత్రాంగం యావత్తు తోడ్పాటును అందిస్తూ అండగా నిలిచేలా ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నత స్థాయిలో సమీక్షలు ఏర్పాటు చేయించిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిరక్షిస్తూ, తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులను ఆరుతడి పంటల సాగు వైపు ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. తీగజాతి, పందిరి కూరగాయల సాగుకు, పాడి పెంపకానికి ప్రభుత్వం నుండి రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈ పంటలను కోతులు, అడవి పందులు వంటి వాటి బెడద నుండి కాపాడుకునేందుకు వీలుగా సోలార్ ఫెన్సింగ్ కోసం సబ్సిడీ అందించేలా చొరవ చూపుతామని అన్నారు. కోతులు, అటవీ జంతువులు జనావాసాలలోకి రాకుండా అటవీ ప్రాంతాల్లో విరివిగా పండ్ల మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఉమ్మడి జిల్లాలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, చుక్క నీరు కూడా వృథా కాకుండా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలన...

## ఆరెపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ




**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా :** భీమారం మండలం,ఆరెపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చెన్నూర్ కోర్టు న్యాయమూర్తి పి. రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. న్యాయ సహాయం అవసరమైన ప్రతి ఒక్కరూ మండల న్యాయ సేవా సంస్థను సంప్రదించి ఉచిత సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే కోర్టులలో నిర్వహించే లోక్ అదాలత్ ద్వారా రాజీ పరిష్కారానికి అనుకూలమైన కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని తెలిపారు. అదేవిధంగా గంజాయి, గుడుంబా మరియు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి సంబంధించిన కఠిన చట్టాలు మరియు శిక్షల గురించి ప్రజలకు వివరించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమారం ఎస్ఐ ఎ. రాజేందర్, న్యాయవాదులు కె. మహేష్, శ్రీనివాస్, పున్నం, జెక సంజీవ్, కొప్పుల ప్రభాకర్, రమ్య, మమత, ఆరెపల్లి గ్రామ సర్పంచ్ వీరయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాల్వంచ మండలంలో సర్ ప్రోగ్రాం ను పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు







**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ, జూలై 20(పోరు తెలంగాణ ప్రతినిధి, జివిరత్నం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పలు పంచాయితీల్లోని ప్రభాత్ నగర్, పుల్లాయిగూడెం, పునుకుల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పర్యటించి సర్ ప్రోగ్రాంలో జరుగుతున్న నమోదు పై పలు సూచనలు, సలహాలను బీ.యల్. ఓ లకు అందించిన మండల అధ్యక్షుడు గంగిరెడ్డి భువన్ సుందర్ రెడ్డి,డీసీసీ కార్యదర్శి నరహరి,రైతు సహకార బ్యాంక్ డైరెక్టర్ పాపారావు లు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమం గురించి ఎన్యుమరేషన్ ఫారం గురించి ఓటర్స్ కు విశిదీకరించారు. ఓటర్స్ విధిగా ఎన్యుమరేషన్ ఫారమ్స్ ను బీయల్ఓ లకు అందచేసి ఓట్ నమోదుచేసుకోవాలని సూచించారు.ప్రభాత్ నగర్ పోలింగ్ స్టేషన్ నెంబర్ 11,పుల్లాయిగూడెం పోలింగ్ స్టేషన్ 18,పుల్లాయిగూడెం పోలింగ్ స్టేషన్ 19 ల బీయల్ఓ లను కలసి ఓటర్ల నమోదు కు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడం వలన రైతులు, వ్యవసాయ కూలీలు ఉదయమే పనులకు వెళ్తారని,సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని వస్తారని, ఉదయం పనులకు వెళ్లక ముందు, సాయంత్రం పనుల నుండి వచ్చిన అనంతరం నమోదు కార్యక్రం బీయల్ఓ లు చేపట్టి ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ. యల్.ఏ లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి,బండి నాగ రాజు,ఆవుల మధు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో 121 దరఖాస్తులు స్వీకరణ

**అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: అదనపులి కలెక్టర్ విక్టర్.**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 (పోరు తెలంగాణ న్యూస్:) :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విక్టర్. ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 121 దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను అదనపు కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో పాండు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతలమానేపల్లి మండలంలో సమగ్ర భూ సర్వే అవగాహన గ్రామసభలు



**పోరు తెలంగాణ జులై 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని బాలాజీ అనుకొండ, రవీంద్రానగర్, కొర్సిని గ్రామ పంచాయతీల్లో సమగ్ర భూ సర్వేపై అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహించారు.ఈ సభల్లో భూ సర్వే విధానం, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పత్రాల నమోదు తదితర అంశాలపై అధికారులు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్, ఎంపీడీఓ సత్యనారాయణ, స్థానిక సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, డిప్యూటీ తహసీల్దార్ దౌలత్ రావు, సర్వేయర్ శ్రీకాంత్, గిర్దావర్, గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగం అవుతున్న విద్యార్థుల భవిష్యత్తు ఆశ్రమ ఆశ నిరాశతో. ఆశ్రమ వసతి గృహంలో అస్తవ్యస్త పరిస్థితులు









**ఒక్క వార్డెన్‌తో మూడు హాస్టళ్లు...**

**విద్యార్థుల భద్రత గాలికొదిలిన అధికారులు....**

**వాచ్‌మెన్ లేక రాత్రిళ్లు గోడ దూకుతున్న విద్యార్థులు... పాము కాటు ఘటనతో వెలుగులోకి వచ్చిన నిర్లక్ష్యం....**

**మౌలిక వసతుల లేమి, సిబ్బంది కొరత, పరిపాలనా వైఫల్యంతో ప్రశ్నార్థకంగా మారిన గిరిజన విద్యార్థుల భవిష్యత్....**

**పోరు తెలంగాణ జులై 20, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల, వసతి గృహం గిరిజన, దళిత, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన నివాసం, పోషకాహారం, క్రమశిక్షణతో కూడిన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తు సాధించాలని ఆశిస్తూ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చేర్పిస్తుంటారూ. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఆ లక్ష్యాలకు పూర్తిగా భిన్నంగా ఉంటే, అది కేవలం ఒక హాస్టల్ సమస్య మాత్రమే కాదు, ప్రభుత్వ సంక్షేమ వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనంగా మారుతుంది. ఇటీవల ఆశ్రమ వసతి గృహంలో వెలుగుచూసిన పరిస్థితులు విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్య, క్రమశిక్షణ అన్నింటినీ ప్రశ్నార్థకంగా మార్చాయి. సిబ్బంది కొరత, పర్యవేక్షణ లోపం, మౌలిక వసతుల లేమి, అధికారుల నిర్లక్ష్యం కలిసి హాస్టల్‌ను సమస్యల నిలయంగా మార్చినట్లు విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ఒకే వార్డెన్‌తో మూడు హాస్టళ్లు... ఎలా సాధ్యం?**

హాస్టల్‌లో పూర్తి స్థాయి వార్డెన్ లేకపోవడంతో ఒకే వార్డెన్‌కు మూడు ఆశ్రమ వసతి గృహాల ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇది పరిపాలనా పరంగా అత్యంత కీలకమైన లోపంగా పలువురు అభిప్రాయపడుతున్నారు. వార్డెన్ అనేది కేవలం హాజరు చూసే ఉద్యోగి కాదు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, క్రమశిక్షణ, ఆహారం, హాస్టల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందన వంటి అనేక బాధ్యతలు ఆయనపై ఉంటాయి. ఒక వ్యక్తి మూడు హాస్టళ్లను ఒకేసారి పర్యవేక్షించడం ఆచరణలో అసాధ్యమని విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఫలితంగా రాత్రి వేళల్లో విద్యార్థులు ఏం చేస్తున్నారో గమనించే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పర్యవేక్షణ లోపమే ఇటీవల జరిగిన ప్రమాదకర ఘటనకు కారణమైందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాము కాటు ఘటన... అదృష్టవశాత్తూ తప్పిన ప్రమాదం కొద్ది రోజుల క్రితం జరిగిన ఘటన హాస్టల్‌లోని భద్రతా వైఫల్యాన్ని బహిర్గతం చేసింది. రాత్రి సమయంలో 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి హాస్టల్ ప్రహరీ గోడ దూకి బయటకు వెళ్లాడు. సమాచారం ప్రకారం అతడు సిగరెట్లు కొనుగోలు చేసేందుకు వెళ్లినట్లు తెలిసింది. అదే సమయంలో అతని కాలికి పాము కాటేసినట్లు అనుమానం వ్యక్తమైంది. వెంటనే హాస్టల్ వంట సిబ్బంది అప్రమత్తమై విద్యార్థిని కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. అయితే ఈ సంఘటన ఒక కీలక ప్రశ్నను లేవనెత్తుతోంది. హాస్టల్‌లో రాత్రి సమయంలో వాచ్‌మెన్ లేదా వార్డెన్ అప్రమత్తంగా ఉంటే ఆ విద్యార్థి గోడ దూకి బయటకు వెళ్లే పరిస్థితి వచ్చేదా? ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, ప్రమాదం జరగకుండా చూడటమే పరిపాలన అసలు బాధ్యత కాదా? అనే ప్రశ్నలు తల్లిదండ్రులు లేవనెత్తుతున్నారు.

**రాత్రిళ్లు గోడ దూకుతున్న విద్యార్థులు... ఎవరి బాధ్యత?**

హాస్టల్‌లో వాచ్‌మెన్ లేకపోవడంతో రాత్రి సమయంలో కొంతమంది విద్యార్థులు బయటకు వెళ్తున్నట్లు సమాచారం. సిగరెట్లు, గుట్కాలు వంటి వ్యసనాలకు అలవాటు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్క విద్యార్థి వ్యక్తిగత సమస్యగా కాకుండా, మొత్తం హాస్టల్ క్రమశిక్షణకు ముప్పుగా మారే అవకాశం ఉందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. పిల్లలు యుక్తవయస్సులో ఉన్నప్పుడు సరైన పర్యవేక్షణ లేకుంటే చెడు అలవాట్లకు లోనయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో హాస్టల్ సిబ్బంది బాధ్యత మరింత పెరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. మారలేదు. కానీ ఇలాంటి ఘటనలు మళ్లీ జరగవని ఎవరూ చెప్పలేరు. భద్రతా లోపాలు, సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి యథాతథంగా కొనసాగితే భవిష్యత్తులో మరింత తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు. విద్యార్థుల ప్రాణాలకు సంబంధించిన అంశాల్లో ఆలస్యం ప్రమాదకరమని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి లోపాలను సరిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

**బాధ్యత ఎవరిది..? ఇకనైనా మేల్కొంటారా..?**

ఆశ్రమ వసతి గృహాల్లో వరుసగా వెలుగులోకి వస్తున్న సమస్యలు అధికార యంత్రాంగం పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన చోట వార్డెన్‌ల కొరత, వాచ్‌మెన్ లేకపోవడం, మౌలిక వసతుల లోపం, రాత్రి వేళల్లో తగిన భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వంటి అంశాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకే వార్డెన్‌కు మూడు హాస్టళ్ల బాధ్యతలు అప్పగించడం వల్ల ప్రతి హాస్టల్‌పై సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యం కావడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించే పరిస్థితి లేకపోవడం విద్యార్థుల భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తోంది. బాత్రూమ్‌ల వద్ద వెలుతురు లేకపోవడం, కిచెన్‌లో సరైన సౌకర్యాలు లేకపోవడం, శిథిలావస్థకు చేరుతున్న మౌలిక వసతులు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేస్తున్నాయి. ఏఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే విషయమే అయినప్పటికీ, ఇది వ్యవస్థకు ఒక గట్టి హెచ్చరికగా భావించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సమస్యలు యథాతథంగా కొనసాగితే భవిష్యత్తులో మరింత తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఆలస్యం ప్రమాదకరమని, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, అన్ని ఆశ్రమ వసతి గృహాల పరిస్థితిని సమీక్షించి, అవసరమైన సిబ్బందిని నియమించి, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టం చేయాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం దృష్టి సారిస్తుందా..? లేక మరో ప్రమాదం కోసం ఎదురుచూస్తుందా..? ఆశ్రమ వసతి గృహాలు గిరిజన, నిరుపేద విద్యార్థులకు కేవలం వసతి కల్పించే కేంద్రాలు మాత్రమే కాదు... వారి భవిష్యత్తుకు పునాది వేసే విద్యా కేంద్రాలు. అలాంటి చోట విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రాధాన్యంగా ఉండాలి. కానీ వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వార్డెన్‌ల ఖాళీలు భర్తీ కాకపోవడం, వాచ్‌మెన్ లేకపోవడం, భవనాల నిర్వహణలో నిర్లక్ష్యం, రాత్రి భద్రతా చర్యలు లేకపోవడం, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు సంవత్సరాలుగా కొనసాగుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సమస్యలు వెలుగులోకి వచ్చినప్పుడల్లా తాత్కాలిక చర్యలకే పరిమితమవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రతి ఆశ్రమ వసతి గృహంలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించడం, ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయడం, రాత్రి పూట పర్యవేక్షణను బలోపేతం చేయడం, సీసీ కెమెరాలు, తగిన లైటింగ్, అత్యవసర స్పందన వ్యవస్థలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు అవసరమని సూచిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ వసతి గృహాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, లోపాలను సరిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. "విద్యార్థుల భద్రతపై రాజీ ఉండకూడదు; ప్రమాదం జరిగిన తర్వాత కాదు, ముందే నివారణ చర్యలు తీసుకోవాలి" అనే డిమాండ్ రోజురోజుకూ బలంగా వినిపిస్తోంది. దీంతో ఈ ప్రత్యేక కథనం అధికార యంత్రాంగాన్ని మేల్కొలుపుతుందా? లేక మరో ఘటన తర్వాతే చర్యలు తీసుకుంటారా? అన్న ప్రశ్నకు సమాధానం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**సమస్యలు తెలిసినా... పరిష్కారం ఎప్పుడు?**

ఆశ్రమ వసతి గృహాలపై సమగ్ర సంస్కరణలు అవసరం ఆశ్రమ వసతి గృహాల్లో వెలుగులోకి వస్తున్న సమస్యలు ఒక్కరోజులో ఏర్పడినవి కావు. ఏళ్లుగా పేరుకుపోతున్న నిర్లక్ష్యం, ఖాళీ పోస్టుల భర్తీలో జాప్యం, మౌలిక వసతుల నిర్వహణలో లోపాలు, పర్యవేక్షణ వ్యవస్థ బలహీనత వంటి కారణాల వల్ల పరిస్థితి ఈ స్థాయికి చేరిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్య వంటి అత్యంత కీలక అంశాల్లో రాజీ పడటం సమాజానికి మంచిది కాదని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. ప్రతి ఆశ్రమ వసతి గృహంలో అవసరమైన సంఖ్యలో వార్డెన్‌లు, సహాయ వార్డెన్‌లు, వాచ్‌మెన్, పారిశుధ్య సిబ్బందిని నియమించడం అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి వేళల్లో కచ్చితమైన పర్యవేక్షణ ఉండేలా విధులు నిర్వహించే సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు, విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్, ఫిర్యాదు వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని సూచిస్తున్నారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి హాస్టళ్లలో భద్రత, పారిశుధ్యం, ఆహార నాణ్యత, విద్యుత్, తాగునీరు, బాత్రూమ్‌లు, వంటశాల, హాస్టల్ భవనాల స్థితిగతులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం ద్వారా లోపాలను వెంటనే గుర్తించి సరిదిద్దే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు, విద్యార్థుల ఫిర్యాదులను నేరుగా స్వీకరించే వ్యవస్థ లేకపోవడం కూడా సమస్యలను మరింత పెంచుతోందని విమర్శలు ఉన్నాయి. ప్రతి హాస్టల్‌లో ఫిర్యాదుల పెట్టె, నెలవారీ తల్లిదండ్రుల సమావేశాలు, విద్యార్థులతో ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని విద్యావేత్తలు సూచిస్తున్నారు. ప్రభుత్వం గిరిజన విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటిస్తున్న నేపథ్యంలో, ఆ లక్ష్యం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కనిపించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఆశ్రమ వసతి గృహాలు నిజంగా విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని కల్పించినప్పుడే ప్రభుత్వ సంక్షేమ విధానాల అసలు ఫలితం కనిపిస్తుందని వారు అంటున్నారు.

## బంగారం, వెండి కాదు.. ఇప్పుడు దీనిదే హవా.. కాసుల వర్షం కురిపిస్తున్న వైట్ మెటల్..



మీరు ఇంకా బంగారం, వెండి రేట్ల గురించే చర్చిస్తున్నారా..? అయితే మీరు ఒక పెద్ద అప్‌డేట్‌ను మిస్ అవుతున్నట్టే.. ఒకప్పుడు ఇంటి సామాన్లకే పరిమితమైన అల్యూమినియం.. ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ మార్కెట్‌ను షేక్ చేస్తోంది. లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో నాలుగేళ్ల రికార్డులను తిరగరాస్తూ.. కిలో రూ.375 మార్కును తాకిన ఈ లోహం.. ఇన్వెస్టర్లకు బంగారు బాతులా మారింది. అక్షయ తృతీయ అనగానే అందరి దృష్టి బంగారం, వెండి ధరల మీద ఉంటుంది. ఈ ఏడాది బంగారం ధర 10 గ్రాములకు రూ.1.54 లక్షలు దాటితే, వెండి కిలో రూ.2.50 లక్షల మార్కును తాకింది. కానీ సైలెంట్‌గా దూసుకుపోతూ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్న మరో లోహం ఉంది.. అదే అల్యూమినియం. గత నాలుగేళ్లలో ఎన్నడూ లేనంతగా లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో దీని ధరలు గరిష్ట స్థాయికి చేరుకోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

**అల్యూమినియం మాస్ దూకుడు: ఎందుకింత డిమాండ్?**

భారత మార్కెట్‌లో అల్యూమినియం ధర ప్రస్తుతం కిలోకు రూ.375కు చేరుకుంది. బంగారం లాంటి ఖరీదైన లోహాల కంటే అల్యూమినియంలో వృద్ధి శాతం ఎక్కువగా ఉండటంతో పెట్టుబడిదారులు అటువైపు మొగ్గు చూపుతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల యారీలో బరువు తగ్గించడం కోసం అల్యూమినియం వాడకం విపరీతంగా పెరిగింది. బ్యాటరీ కేసింగ్స్ నుంచి బాడీ పార్ట్స్ వరకు దీనికే ప్రాధాన్యత ఇస్తున్నారు. సోలార్ ప్యానెల్స్, విండ్ టర్బైన్ల తయారీలో అల్యూమినియం కీలక పాత్ర పోషిస్తోంది. చైనా, భారత్ వంటి దేశాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ లోహానికి భారీ గిరాకీ ఏర్పడింది.

**ధరలు పెరగడానికి అసలు చిక్కు ఎక్కడ?**

డిమాండ్ ఎంత ఉన్నా, సరఫరా మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కొన్ని యుద్ధాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అల్యూమినియం ఉత్పత్తిని దెబ్బతీశాయి. యుద్ధాల ప్రభావం: ఉక్రెయిన్, మధ్యప్రాచ్య దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల సప్లై చైన్ అతలాకుతలమైంది. విద్యుత్ ఖర్చులు: అల్యూమినియం తయారీకి భారీగా విద్యుత్తు అవసరం. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో విద్యుత్ ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి వ్యయం పెరిగి, అది నేరుగా కస్టమర్ల మీద పడుతోంది. నిల్వలు తగ్గడం: లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్ వేర్‌హౌస్‌లలో నిల్వలు క్రమంగా తగ్గుతుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోంది.

**పెట్టుబడిదారులకు పండగేనా?**

నిపుణుల విశ్లేషణ ప్రకారం.. ఈ ఏడాది అల్యూమినియం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉండి, సరఫరా తక్కువగా ఉండటంతో ధర తగ్గే సూచనలు కనిపించడం లేదు. బంగారం, వెండి ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుకోవడంతో మధ్యతరగతి ఇన్వెస్టర్లు అల్యూమినియం, రాగి వంటి లోహాలపై దృష్టి సారిస్తున్నారు.

## ఎయిర్‌టెల్ కస్టమర్లకు బిగ్ షాక్.. పెరిగిన రీఛార్జ్ ధరలు కొత్త రేట్లు ఇవే..




ఎయిర్‌టెల్ తన యూజర్లకు ఊహించని షాక్ ఇచ్చింది. తన పాపులర్ ప్రీపెయిడ్ ప్లాన్ల ధరలను సవరించడంతో పాటు ఫ్రీ క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలను సైలెంట్‌గా తొలగించింది. రోజురోజుకు పెరుగుతున్న ఈ రీఛార్జ్ ధరలు సామాన్యుడిపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయి? ఎయిర్‌టెల్ కొత్త ధరలు ఎలా ఉన్నాయి అనే విషయాలు తెలుసుకుందాం.. ప్రముఖ టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ యూజర్లకు గట్టి షాక్ ఇచ్చింది. తన పాపులర్ రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచడమే కాకుండా అందులో లభించే కొన్ని కీలక ప్రయోజనాలను సైలెంట్‌గా తొలగించింది. దేశంలో మొబైల్ టారిఫ్‌లు తక్కువగా ఉన్నాయని కంపెనీ యాజమాన్యం చెబుతున్నప్పటికీ వరుస పెంపులు సాధారణ వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా ఎయిర్‌టెల్ తన అత్యంత ఆదరణ పొందిన రూ. 859 ప్లాన్ ధరను రూ. 899కి సవరించింది. ఇందులో లభించే 84 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1.5+దీ డేటా, అపరిమిత కాల్స్ వంటి వాటిలో మార్పు లేనప్పటికీ.. ఒక ప్రధాన ప్రయోజనాన్ని కంపెనీ కట్ చేసింది. గతంలో ఈ ప్లాన్‌తో లభించే రివార్డ్స్‌మినీ సబ్‌స్క్రిప్షన్‌ను ఎయిర్‌టెల్ తొలగించింది. దీనివల్ల వినియోగదారులు ప్రతి నెలా పొందే రూ.80 క్యాష్‌బ్యాక్ ప్రయోజనాన్ని కోల్పోనున్నారు.

**రూ. 799 ప్లాన్ రద్దు.. తగ్గిపోయిన ఆప్షన్లు**

బడ్జెట్ ధరలో 1.5డేటాను కోరుకునే వారి కోసం అందుబాటులో ఉన్న రూ. 799 ప్లాన్‌ను ఎయిర్‌టెల్ పూర్తిగా రద్దు చేసింది. ఈ ప్లాన్‌లో 77 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1.5+దీ డేటా, అన్‌లిమిటెడ్ కాలింగ్ లభించేవి. దీంతో తక్కువ ధరలో ఎక్కువ వ్యాలిడిటీ కోరుకునే వారికి ఆప్షన్స్ తగ్గిపోయాయి. మీకు రోజుకు 2+దీ డేటా, ఓటీటీలు కావాలంటే, ఇప్పుడు రూ.1029 ప్లాన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. 84 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2 డేటా, అపరిమిత 5+, 3 నెలల జియోహాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. అయితే దీని కోసం వినియోగదారులు మునుపటి కంటే ఎక్కువ చెల్లించాల్సి వస్తోంది.

**వరుసగా పెరుగుతున్న ధరలు**


ఎయిర్‌టెల్ గత కొద్ది నెలలుగా తన ప్లాన్లలో అనేక మార్పులు చేస్తూ వస్తోంది.

నవంబర్ 2025: రూ. 189 ఎంట్రీ లెవల్ ప్లాన్ రద్దు. ఇప్పుడు కనీస ప్యాక్ రూ.199 నుండి ప్రారంభం.

అంతర్జాతీయ రోమింగ్: ఈ ఏడాది ప్రారంభంలో రూ.4,000గా ఉన్న ధరను ఏకంగా రూ. 4,999కి పెంచేసింది.

ఎయిర్‌టెల్ చేస్తున్న ఈ మార్పుల వల్ల దీర్ఘకాలిక ప్లాన్ల ధరలు భారీగా పెరిగాయి. కొన్ని చిన్నపాటి అదనపు ప్రయోజనాలను తొలగించడం వల్ల వినియోగదారులపై పరోక్షంగా భారం పడుతోంది. ఎయిర్‌టెల్ లో రీఛార్జ్ చేసే ముందు జియో లేదా విఐ వంటి ఇతర కంపెనీల ప్లాన్లను ఒకసారి సరిచూసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## బిడ్డ అంటే ఎంత ప్రేమనో.. ఏకంగా 3 కిలోల వెండితో వెడ్డింగ్ కార్డు ప్రింట్ చేయించిన తండ్రి..!




మీరు చాలా వెడ్డింగ్ కార్డులను చూసి ఉంటారు. కొన్నిసార్లు ఖరీదైన కాగితం, కొన్నిసార్లు వెల్వెట్ పెట్టెలు, డిజిటల్ కార్డులు కూడా. కానీ రాజస్థాన్ రాజధాని జైపూర్?లో ఒక తండ్రి తన ముద్దుల కుమార్తె వివాహం కోసం ఒక ప్రత్యేకమైన కార్డును సృష్టించాడు. అది రాబోయే తరాలకు ఒక చక్కటి ఉదాహరణగా నిలుస్తుంది. మీరు చాలా వెడ్డింగ్ కార్డులను చూసి ఉంటారు. కొన్నిసార్లు ఖరీదైన కాగితం, కొన్నిసార్లు వెల్వెట్ పెట్టెలు, డిజిటల్ కార్డులు కూడా. కానీ రాజస్థాన్ రాజధాని జైపూర్?లో ఒక తండ్రి తన ముద్దుల కుమార్తె వివాహం కోసం ఒక ప్రత్యేకమైన కార్డును సృష్టించాడు. అది రాబోయే తరాలకు ఒక చక్కటి ఉదాహరణగా నిలుస్తుంది. జైపూర్?కు చెందిన శివ్ జ్యువెలర్ వ్యాపారి కుమార్తె శ్రుతి వివాహానికి దాదాపు రూ. 25 లక్షల విలువైన 3 కిలోల స్వచ్ఛమైన వెండిని ఉపయోగించి అద్భుతమైన 'వివాహ ఆహ్వానం'ను రూపొందించాడు. ఈ కార్డు అత్యంత అద్భుతమైన లక్షణం దాని డిజైన్. 128 వేర్వేరు ముక్కలతో తయారు చేసిన ఈ కార్డులో ఒక్క మేకు, స్క్రూ కూడా ఉపయోగించలేదు. ఇది స్వచ్ఛమైన వెండితో పురాతన చేతిపనుల పరిపూర్ణ సమ్మేళనంతో చెక్కడం జరిగింది. శివ్ జ్యువెలర్ తన కుమార్తె వివాహానికి బంధువులే కాకుండా విశ్వంలోని అన్ని దేవుళ్లు, దేవతలు కూడా సాక్ష్యమివ్వాలని కోరుకున్నాడు. అందువల్ల, ఈ 8 ఇ 6.5-అంగుళాల కార్డులో 65 మంది దేవుళ్లు, దేవతల క్లిష్టమైన చిత్రాలతో చెక్కారు.

**పైభాగంలో:** గణేశుడు కూర్చుని ఉన్నాడు.

**కుడి-ఎడమ:** శివుడు, పార్వతి దేవి, విష్ణువు, లక్ష్మీ దేవి విగ్రహాలు.

**అతి ముఖ్యమైనది:** ఈ కార్డులు శ్రీకృష్ణుని జీవిత సంఘటనలు, విష్ణువు దశావతారాలు, దక్షిణ భారత శైలి తిరుపతి శ్రీవెంకటేశ్వరుడి దర్శనాన్ని వర్ణించారు.

# కేవలం రూ.1000తో మొదలు పెట్టండి.. ఐదేళ్లలో రూ.10 లక్షలు మీ సొంతం!




డబ్బు సంపాదించేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. సరైన అవగాహన లేక చాలా మంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటారు. అయితే సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే ఇన్వెస్ట్‌మెంట్ల వైపు వెళితే తక్కువ సమయంలో లక్షలాది రూపాయలను కూడబెట్టుకోవచ్చు. మీరు కేవలం రూ.1000తోనే మొదలు పెట్టి ఐదేళ్లలోనే రూ.10 లక్షలను సొంతం చేసుకోవచ్చు. అదేలాగో చూద్దాం.. ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన, నిలకడైన రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు ఇండియా పోస్ట్ టైమ్ డిపాజిట్ పథకం ఒక అద్భుతమైన ఎంపిక. ఈ పథకం బ్యాంకు ఎఫ్‌డీ లాగా పనిచేస్తుంది. అలాగే ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు, సీనియర్ సిటిజన్లు, అలాగే సురక్షితమైన పెట్టుబడులను కోరుకునే వారిలో ఇది బాగా ప్రాచుర్యం పొందింది.ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన, నిలకడైన రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు ఇండియా పోస్ట్ టైమ్ డిపాజిట్ పథకం ఒక అద్భుతమైన ఎంపిక. ఈ పథకం బ్యాంకు ఎఫ్‌డీ లాగా పనిచేస్తుంది. అలాగే ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు, సీనియర్ సిటిజన్లు, అలాగే సురక్షితమైన పెట్టుబడులను కోరుకునే వారిలో ఇది బాగా ప్రాచుర్యం పొందింది.

**1 / 6**

వడ్డీ రేటు, పెట్టుబడి కాలపరిమితి: ఈ పథకం 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు పెట్టుబడి కాలపరిమితులను అందిస్తుంది. ప్రస్తుతం ఇది 6.90% నుండి 7.50% వరకు వడ్డీ రేట్లను అందిస్తోంది. వివిధ కాలపరిమితులను బట్టి వడ్డీ రేటు నిర్ణయించబడుతుంది. దీనివల్ల పెట్టుబడిదారులు తమ అవసరాలకు బాగా సరిపోయే కాలపరిమితిని ఎంచుకోవడానికి వీలు కలుగుతుంది. వడ్డీ రేటు, పెట్టుబడి కాలపరిమితి: ఈ పథకం 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు పెట్టుబడి కాలపరిమితులను అందిస్తుంది. ప్రస్తుతం ఇది 6.90% నుండి 7.50% వరకు వడ్డీ రేట్లను అందిస్తోంది. వివిధ కాలపరిమితులను బట్టి వడ్డీ రేటు నిర్ణయించబడుతుంది. దీనివల్ల పెట్టుబడిదారులు తమ అవసరాలకు బాగా సరిపోయే కాలపరిమితిని ఎంచుకోవడానికి వీలు కలుగుతుంది.

**2 / 6**

7 లక్షల రూపాయలపై మీకు ఎంత రాబడి వస్తుంది?: ఒక పెట్టుబడిదారుడు 7.50% వడ్డీ రేటుతో 5 సంవత్సరాల కాలానికి రూ.700,000 పెట్టుబడి పెడితే వారు సుమారుగా రూ.314,964 వడ్డీని పొందుతారు. అంటే, మొత్తం మెచ్యూరిటీ మొత్తం సుమారుగా రూ.1014,964 అవుతుంది. ఇది ఎలాంటి మార్కెట్ రిస్క్ లేకుండా వచ్చే నికర లాభం. 7 లక్షల రూపాయలపై మీకు ఎంత రాబడి వస్తుంది?: ఒక పెట్టుబడిదారుడు 7.50% వడ్డీ రేటుతో 5 సంవత్సరాల కాలానికి రూ.700,000 పెట్టుబడి పెడితే వారు సుమారుగా రూ.314,964 వడ్డీని పొందుతారు. అంటే, మొత్తం మెచ్యూరిటీ మొత్తం సుమారుగా రూ.1014,964 అవుతుంది. ఇది ఎలాంటి మార్కెట్ రిస్క్ లేకుండా వచ్చే నికర లాభం.

**3 / 6**

హామీ ఇచ్చిన రిటర్న్‌ల లక్షణాలు: ఈ పథకం అతిపెద్ద బలం దాని హామీతో కూడిన రాబడులు. స్టాక్ మార్కెట్ లేదా మ్యూచువల్ ఫండ్లలా కాకుండా, ఇది హెచ్చుతగ్గుల ప్రమాదాన్ని ఎదుర్కోదు. అందువల్ల తమ డబ్బు భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేవారికి ఇది ఒక మంచి ఎంపిక. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. ఏ భారత పౌరుడైనా తమ సమీపంలోని పోస్ట్ ఆఫీసులో ఖాతా తెరవవచ్చు.హామీ ఇచ్చిన రిటర్న్‌ల లక్షణాలు: ఈ పథకం అతిపెద్ద బలం దాని హామీతో కూడిన రాబడులు. స్టాక్ మార్కెట్ లేదా మ్యూచువల్ ఫండ్లలా కాకుండా, ఇది హెచ్చుతగ్గుల ప్రమాదాన్ని ఎదుర్కోదు. అందువల్ల తమ డబ్బు భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేవారికి ఇది ఒక మంచి ఎంపిక. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. ఏ భారత పౌరుడైనా తమ సమీపంలోని పోస్ట్ ఆఫీసులో ఖాతా తెరవవచ్చు.

**4 / 6**

కనీస పెట్టుబడి: రూ.1,000, ఆ తర్వాత రూ.1,000 గుణిజాలలో పెట్టుబడి పెట్టండి. ఇందులో గరిష్ట పెట్టుబడి పరిమితి అంటూ ఏమిలేదు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది నామినీలను జోడించే సౌకర్యం ఉంది. మీకు అవసరమైనప్పుడు డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. మీకు అకస్మాత్తుగా డబ్బు అవసరమైతే, ఆరు నెలల తర్వాత మీరు ముందస్తు ఉపసంహరణ సౌకర్యాన్ని పొందవచ్చు. వడ్డీ రేటు కొద్దిగా మారినప్పటికీ ఇది అత్యవసర పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

కనీస పెట్టుబడి: రూ.1,000, ఆ తర్వాత రూ.1,000 గుణిజాలలో పెట్టుబడి పెట్టండి. ఇందులో గరిష్ట పెట్టుబడి పరిమితి అంటూ ఏమిలేదు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది నామినీలను జోడించే సౌకర్యం ఉంది. మీకు అవసరమైనప్పుడు డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. మీకు అకస్మాత్తుగా డబ్బు అవసరమైతే, ఆరు నెలల తర్వాత మీరు ముందస్తు ఉపసంహరణ సౌకర్యాన్ని పొందవచ్చు. వడ్డీ రేటు కొద్దిగా మారినప్పటికీ ఇది అత్యవసర పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**5 / 6**

ఇక 5 సంవత్సరాల ఇ పథకం సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును అందిస్తుంది. అయితే ఈ పథకంపై సంపాదించిన వడ్డీ పూర్తిగా పన్ను పరిధిలోకి వస్తుంది. నిర్దేశించిన పరిమితిని మించినట్లయితే టీడీఎస్ వర్తిస్తుంది. మీరు సురక్షితమైన, స్థిరమైన, ప్రభుత్వ హామీ ఉన్న పెట్టుబడి కోసం చూస్తున్నట్లయితే పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్ మీ ఆర్థిక ప్రణాళికలో ఒక బలమైన భాగంగా మారగలదు.

ఇక 5 సంవత్సరాల ఇ పథకం సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును అందిస్తుంది. అయితే ఈ పథకంపై సంపాదించిన వడ్డీ పూర్తిగా పన్ను పరిధిలోకి వస్తుంది. నిర్దేశించిన పరిమితిని మించినట్లయితే టీడీఎస్ వర్తిస్తుంది. మీరు సురక్షితమైన, స్థిరమైన, ప్రభుత్వ హామీ ఉన్న పెట్టుబడి కోసం చూస్తున్నట్లయితే పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్ మీ ఆర్థిక ప్రణాళికలో ఒక బలమైన భాగంగా మారగలదు.

# ఏసీ ఆన్ చేసే ముందు ఈ చిన్న పని చేస్తే.. ఎంత వాడినా కరెంట్ బిల్లు రూ. 500 దాటదు.!



వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు ఏసీ అనేది నేడు విలాసం కాదు, ఒక అవసరంగా మారింది. అయితే, చాలామందికి ఏసీని ఎలా సమర్థవంతంగా వాడాలో తెలియదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఏసీని సరైన పద్ధతిలో వాడితే విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చు. దీని కోసం భారీ మార్పులు అవసరం లేదు, కేవలం కొన్ని చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. చాలామంది గది త్వరగా చల్లబడాలని ఏసీ ఉష్ణోగ్రతను 16 లేదా 18 డిగ్రీల వద్ద ఉంచుతారు. ఇది ఏమాత్రం సరైన పద్ధతి కాదు. ఏసీ ఉష్ణోగ్రతను ఎప్పుడూ 25 నుంచి 26 డిగ్రీల మధ్య ఉంచడం శ్రేయస్కరం. ఇలా చేయడం వల్ల కంప్రెసర్ మీద భారం తగ్గుతుంది, తద్వారా విద్యుత్ వినియోగం తక్కువగా ఉంటుంది. 26 డిగ్రీల వద్ద ఏసీని ఉంచి, ఫ్యాన్‌ను తక్కువ వేగంతో తిప్పడం వల్ల గది అంతటా చల్లదనం సమానంగా వ్యాపిస్తుంది. వేసవి ప్రారంభంలో ఏసీని సర్వీసింగ్ చేయించడం తప్పనిసరి. ఏసీ ఫిల్టర్లలో ధూళి పేరుకుపోతే, గాలి ప్రసరణ సరిగ్గా జరగదు. దీనివల్ల గది చల్లబడటానికి ఏసీ ఎక్కువ సమయం తీసుకుంటుంది. కరెంట్ బిల్లు పెరుగుతుంది. కనీసం నెలకు ఒకసారి ఫిల్టర్లను శుభ్రం చేసుకోవడం వల్ల ఏసీ పనితీరు మెరుగుపడుతుంది. అలాగే, ఇండోర్, అవుట్‌డోర్ యూనిట్ల వద్ద ఎటువంటి అడ్డంకులు లేకుండా చూసుకోవాలి. అతి తక్కువ ఉష్ణోగ్రత వద్ద ఏసీని వాడటం వల్ల చర్మ సమస్యలు, కీళ్ల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. గది ఉష్ణోగ్రతకు, బయటి ఉష్ణోగ్రతకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు, అకస్మాత్తుగా బయటకు రావడం వల్ల శరీరం ఇబ్బందికి గురవుతుంది. అందుకే 26 డిగ్రీల ఉష్ణోగ్రత అనేది మానవ శరీరానికి అత్యంత అనుకూలమైనది. మరికొన్ని కీలక జాగ్రత్తలు గదిలో గాలి బయటకు వెళ్లకుండా కిటికీలు, తలుపులు సరిగ్గా మూసి ఉంచాలి. పాత కాలపు ఏసీల కంటే ఇన్వర్టర్ ఏసీలను వాడటం వల్ల విద్యుత్ ఆదా అవుతుంది.వోల్టేజ్ హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు ఏసీని వాడకపోవడమే మంచిది, దీనివల్ల షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలను నివారించవచ్చు. టైమర్ ఆప్షన్‌ను ఉపయోగించడం ద్వారా అర్ధరాత్రి తర్వాత ఏసీ ఆటోమేటిక్‌గా ఆగిపోయేలా సెట్ చేసుకోవచ్చు.ఈ సూత్రాలను పాటిస్తే, ఈ వేసవిలో చల్లదనంతో పాటు మీ ఆర్థిక భారం కూడా తగ్గుతుంది.

## ITR దాఖలు చేయనున్నారా? అయితే ఈ డాక్యుమెంట్స్ రెడీ చేసుకోండి!




2026-27 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైలింగ్ ప్రారంభమైంది. కొత్త ITR ఫారాలు విడుదలయ్యాయి. చివరి నిమిషం తొందరపాటును నివారించడానికి, పాన్, ఆధార్ లింకింగ్, ఫారం 16, 26ఏఎస్, AIS, పెట్టుబడి రుజువులు వంటి అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవడం ముఖ్యం. పన్నుల సీజన్ మళ్లీ ప్రారంభమవుతున్న వేళ 2026-27 అసెస్మెంట్ సంవత్సరానికి సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైలింగ్‌కు సిద్ధం కావాల్సిన సమయం వచ్చింది. ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండియా ఇప్పటికే కొత్త ఫారాలను విడుదల చేయడంతో, త్వరలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దాఖలు ప్రక్రియలు ప్రారంభం కానున్నాయి. అయితే చాలా మంది చివరి నిమిషం వరకు వేచి ఉండడం వల్ల తప్పులు జరిగే ప్రమాదం పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ముందుగానే పత్రాలను సిద్ధం చేసుకుంటే ఫైలింగ్ ప్రక్రియ సులభంగా పూర్తవుతుంది. ఈ ప్రక్రియలో మొదట అవసరమయ్యేది పాన్ కార్డ్. ఇది ఆధార్‌తో లింక్ అయి ఉందో లేదో ముందుగానే చెక్ చేయాలి. అదేవిధంగా ఇ-వెరిఫికేషన్ కోసం మొబైల్ నంబర్, ఇమెయిల్ వివరాలను పన్ను పోర్టల్‌లో అప్డేట్ చేయడం కీలకం. ఉద్యోగుల కోసం ఫీశీతీఎ 16 అత్యంత ముఖ్యమైన పత్రం. ఇందులో జీతం, ఇఖూ, అలవెన్సుల వివరాలు ఉంటాయి. ఏడాది మధ్యలో ఉద్యోగం మారిన వారు అన్ని సంస్థల నుంచి ఫారం-16 సేకరించాలి. అలాగే ఫీశీతీఎ 26ఏూూ, యాన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్‌మెంట్‌లను డౌన్‌లోడ్ చేసి బ్యాంక్ స్టేట్‌మెంట్‌లతో సరిపోల్చాలి. బ్యాంక్ వడ్డీ, ఇతర ఆదాయాలను మిస్ చేయడం వల్ల తర్వాత నోటీసులు వచ్చే అవకాశం ఉంది. పన్ను ఆదా చేసుకోవాలనుకునే వారికి పెట్టుబడి రుజువులు కీలకం. లైఫ్ ఇన్సూరెన్స్,ూూఖీ, జుూూ, ఆరోగ్య బీమా, పిల్లల ట్యూషన్ ఫీజుల రసీదులు సిద్ధంగా ఉంచాలి. గృహ రుణం ఉన్నవారు బ్యాంక్ నుండి వడ్డీ సర్టిఫికేట్ తీసుకోవాలి. అద్దె ఇంట్లో ఉంటే, రెంట్ అగ్రిమెంట్, రసీదులు అవసరం. అదనంగా ఫ్రీలాన్సింగ్, పెన్షన్, డివిడెండ్లు లేదా ఆస్తి అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాలను కూడా తప్పకుండా ప్రకటించాలి. షేర్లు, మ్యూచువల్ ఫండ్ల లావాదేవీలకు సంబంధించిన పత్రాలు కూడా అవసరం అవుతాయి. గత ఏడాది కాపీ ఉంటే వివరాలు నమోదు చేయడం సులభమవుతుంది.